


EVENING EDITION

నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

4PM
www.suryaa.com
శుక్రవారం
29-08-2025
పేజీలు: 02


# కుర్రాళ్లను పాగల్‌గాళ్లను చేస్తున్న పాయల్

RX100 మూవీ హీరోయిన్ మరోసారి తన పరువాలు చూపిస్తూ సోషల్ మీడియాలో కుర్రవాళ్ల చూపులకు వల విసురుతోంది. ఫస్ట్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఈముద్దుగుమ్మ తర్వాత చకిలపడింది.నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రతో కుర్రాళ్ల హృదయాల్ని గెలుచుకున్న ఈ అమ్మడు ఇప్పుడు తన క్లీవేజ్ పార్ట్ చూపిస్తూ కుర్రాళ్ల హార్ట్ బ్లాస్టర్ చేస్తోంది. పాయల్ రాజ్‌పూజ్ కి టాలీవుడ్‌లో అవకాశాలు వచ్చినప్పటికి సక్సెస్ మాత్రం దరిదాపుల్లోకి కూడా రావడం లేదు.అందుకే సోషల్ మీడియాని అడ్డాగా మార్చుకొని అందాలను ఎర వేస్తోంది. తన హాట్ హాట్ సొగసులు చూపిస్తూ ఫోటోలకు బోల్డ్ లుక్‌స్‌తో పోజులిచ్చింది. రీసెంట్‌గా ఐరన్ చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ బ్యూటిఫుల్ స్మైల్, కలర్ ఫుల్ డ్రెస్సులో అదరగొట్టింది.హీరోయిన్‌కి ఉండాల్సిన అన్నీ క్వాలిటీస్ ఉన్నప్పటికి ఫస్ట్ సినిమాలో నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర చేయడం వల్లే ఏమో ఆమెను అలాంటి పాత్రలకే పరిమితం చేశారు డైరెక్టర్లు. ఇక కుర్రవాళ్లు కూడా ఆమెను అలాగే అందాలు ఆరబోసే పాత్రల్లో కనిపిస్తేనే చూడాలని ముచ్చటప డుతు న్నారు.



# త్రిబాణధారి బార్బరిక్ రివ్యూ





డాక్టర్ శ్యామ్ (సత్యరాజ్) పేరు మోసిన సైకియాట్రిస్ట్. ఆయన ప్రాణం మొత్తం మనవరాలు నిధి (మేఘన) మీదే ఉంటుంది. కొడుకు కోడలు చనిపోవడంతో మనవరాలిని ప్రాణం కంటే ఎక్కువగా పెంచుకుంటాడు. అలాంటిది ఒక రోజు స్కూలుకు వెళ్లి మాయమైపోతుంది శ్యామ్ మనవరాలు. దాంతో పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇస్తాడు. అక్కడ ఇన్స్పెక్టర్ (వీటివి గణేష్) కానిస్టేబుల్ చంద్ర (సత్యం రాజేష్)ను ఇన్వెస్టిగేషన్ కోసం పంపిస్తాడు. మరోవైపు రామ్ (వశిష్ట) విదేశాలకు వెళ్లి సెటిల్ అవ్వాలి అనుకుంటాడు. దానికోసం డబ్బులు సంపాదించడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు. ఆయన స్నేహితుడు దేవ్ (క్రాంతి కిరణ్) జల్సాలకు అలవాటు పడి 30 లక్షల పైగా అప్పులు చేస్తాడు. ఆయన అత్త వాకిలి పద్మ (ఉదయభాను) ఒక ఏరియా మొత్తాన్ని డాన్ లా పాలిస్తూ ఉంటుంది. మరోవైపు తప్పిపోయిన మరవరాలి కోసం వెతుకుతూ ఉంటాడు శ్యామ్. వీళ్ళందరి కథలోకి సత్య (సాంచి రాయ్) ఎలా వచ్చింది.. అసలు ఆ అమ్మాయి దొరికిందా లేదా అనేది అసలు కథ..

త్రిబాణదారి బార్బరిక్.. ట్రైలర్ చూసినప్పుడు అందరూ సోషియో ఫాంటసీ అనుకున్నారు. మహాభారతంలోని క్యారెక్టర్ తీసుకురావడంతో కచ్చితంగా ఇందులో కూడా ఏదో ఒక ఫాంటసీ అంశాలు ఉంటాయని అందరూ అనుకున్నారు. కానీ సినిమాలు మాత్రం అలాంటివి కనిపించకపోవడం కాస్త డిసప్పాయింట్ చేసే విషయం. దర్శకుడు ఆ బార్బరికుడు క్యారెక్టర్ ఇప్పటి కథకు లింకు చేస్తూ స్క్రీన్ ప్లే రాసుకున్నాడు. అంతేగాని ఇందులో ఫాంటసీ అంశాలు ఉండవు. స్టోరీ చాలా వరకు ఈజీగానే అర్థమయిపోతుంది. ముఖ్యంగా శోభన్ బాబు హీరోగా నటించిన సర్పయాగం సినిమా ఛాయలు ఇందులో ఎక్కువగా కనిపిస్తాయి. ఒక సైకియాట్రిస్ట్.. ఆయన మనవరాలు మిస్ అవుతుంది.. మరోవైపు ఇద్దరు కుర్రాళ్ళు ఈ కేసులో ప్రధాన అనుమానితులుగా ఉంటారు.. వీళ్ళందరి చుట్టూ కథ సాగుతూ ఉంటుంది. ఫస్టాఫ్ చాలా వరకు వేగంగానే వెళ్ళిపోయింది. అక్కడక్కడ చిన్నచిన్న ట్విస్టులు ఇస్తూ.. స్క్రీన్ ప్లే ముందుకు వెనక్కి జరిపాడు దర్శకుడు. సత్యరాజ్ మనవరాలు మిస్ అయిన తర్వాత స్టోరీ కాస్త వేగంగా వెళుతుంది. ఇంటర్వెల్ టైంకు మంచి ట్విస్ట్ ఇచ్చి సెకండ్ హాఫ్ మీద క్యూరియాసిటీ పెంచాడు దర్శకుడు. కానీ కీలకమైన సెకండాఫ్ మాత్రం అంత వేగంగా సాగలేదు అనిపించింది. కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అమ్మాయి కేసు సాల్వ్ అయ్యే సమయంలో ఇంకాస్త పగడ్బందీ స్క్రీన్ ప్లే ఉండి ఉంటే బాగుండేది. చివర్లో ఒక ట్విస్ట్ ఇచ్చినా కూడా అది చాలామందికి ముందుగానే అర్థం అయిపోతుంది. రెగ్యులర్ రివెంజ్ డ్రామా కోరుకునే వాళ్లకు ఈ సినిమా పర్లేదు అనిపిస్తుంది. కాకపోతే మనం ముందుగా మాట్లాడుకున్నట్టు ఇందులో ఫాంటసీ అంశాలు లేకపోవడం.. ట్రైలర్ అలా కట్ చేయడంతో థియేటర్ కు వచ్చే ప్రేక్షకులు కచ్చితంగా ఆ విషయంలో డిసప్పాయింట్ అవుతారు. అలాకాకుండా ఒక కమర్షియల్ ఫార్మాట్ రివేంజ్ డ్రామా చూడాలి అనుకునే వాళ్లకు బార్బరిక్ మంచి ఆప్షన్. సైకియాట్రిస్ట్ పాత్రలో సత్యరాజ్ చాలా బాగా నటించాడు. చాలావరకు ఆయన కేవలం కళ్ళతోనే నటించాడు. మరో కీలక పాత్రలో వశిష్ట బాగానే మెప్పించాడు. క్రాంతి కిరణ్ అనే కొత్త నటుడు కూడా బాగానే నటించాడు. ఇక సత్యం రాజేష్ కానిస్టేబుల్ పాత్రలో ఒదిగిపోయాడు. సత్యరాజ్ మనవరాలు పాత్రలో మేఘన నటన బాగుంది. సాంచి రాయ్ పాత్ర కూడా పర్లేదు. ఇక చాలా రోజుల తర్వాత ఉదయభాను స్క్రీన్ మీద కనిపించింది. డాన్ పాత్రలో బాగానే నటించింది ఈమె. మిగిలిన వాళ్లంతా తమ తమ పాత్రలకు న్యాయం చేశారు. ఇన్ఫ్యూజన్ బ్యాండ్ అందించిన సంగీతం పర్లేదు. పాటల కంటే బ్యాక్గ్రౌండ్ స్కోర్ బాగా అనిపించింది. ఎడిటింగ్ జస్ట్ ఓకే. కేవలం రెండు గంటల 8 నిమిషాల నిడివి మాత్రమే ఉండడం ఈ సినిమాకు ప్లస్ పాయింట్. రమేష్ రెడ్డి అందించిన సినిమాటోగ్రఫీ బాగుంది. సినిమాలో ఎక్కువ భాగం వర్షంలోనే సాగుతుంది. ఇక నిర్మాత విజయపాల్ రెడ్డి ఖర్చు విషయంలో కథకు తగ్గట్టు ముందుకు వెళ్లిపోయారు. దర్శకుడు మోహన్ శ్రీవత్స ప్రేక్షకులను మిస్ లీడ్ చేశాడేమో అనిపించింది. ట్రైలర్లో సోషియో ఫాంటసీ అని కాకుండా నేరుగా ఆయింట్ చూపించి ఉంటే బాగుండేది. రివేంజ్ డ్రామాలా చూస్తే మాత్రం ఇది పర్లేదు.

# బీసీసీఐ అధ్యక్ష పదవికి రోజర్ బిన్నీ రాజీనామా

## తాత్కాలిక ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా!



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. 1983 వరల్డ్ కప్ హీరో రోజర్ బిన్నీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయగా, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. బుధవారం జరిగిన అపెక్స్ కౌన్సెల్‌లో కొత్త స్పాన్సర్ కోసం అన్వేషణ, త్వరలో జరగనున్న ఎన్నికలు ప్రధానాంశాలుగా ఉన్నాయి. నూతన అధ్యక్ష పదవికి టీమిండియా మాజీ ఆటగాళ్లు పోటీ పడే అవకాశం ఉంది. గతంలో సౌరవ్ గంగూలీ అధ్యక్షుడిగా పనిచేశారు.నేషనల్ మీడియా కథనాల మేరకు బుధవారం నిర్వహించిన బీసీసీఐ అపెక్స్ కౌన్సెల్ సమావేశం రాజీవ్ శుక్లా నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశంలో స్పాన్సర్‌షిప్ అంశం ప్రధాన చర్చా కేంద్రంగా నిలిచింది. డ్రీమ్ 11తో ఉన్న ఒప్పందం రద్దవడంతో.. రానున్న రెండున్నర సంవత్సరాల పాటు బోర్డుకు కొత్త స్పాన్సర్‌ను వెతకడం ఇప్పుడు అత్యవసరంగా మారింది. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త స్పాన్సర్‌షిప్ పెద్ద సవాలుగా మారింది. ''మన వద్ద రెండు వారాలు కూడా లేవు. మేము ప్రయత్నిస్తున్నాం. కానీ కొత్త టెండర్ వేయడం, చట్టపరమైన ప్రక్రియలు పూర్తిచేయడం, టెక్నికల్ విషయాలు పరిష్కరించడం అనేవి సమయం తీసుకుంటాయి. కేవలం ఆసియా కప్‌కే పరిమితమయ్యే తాత్కాలిక స్పాన్సర్ దిశగా మేము వెళ్లడం లేదు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఉండే దీర్ఘకాలిక స్పాన్సర్ కోసం ప్రయత్నిస్తున్నాం'' అని బోర్డు వర్గాలు రిపోర్ట్‌లో పేర్కొన్నాయి. తాజాగా జాతీయ క్రీడా పాలనా చట్టం ఆమోదం పొందినా, పూర్తి స్థాయిలో అమలు కాలేదు. ఈ కారణంగా వచ్చే నెలలో బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంతో పాటు ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. కొత్త చట్టం అమలులోకి రావడానికి మరో నాలుగు నుంచి ఐదు నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో.. ఎన్నికలను వాయిదా వేయడం సాధ్యం కాదని తెలుస్తోంది.

# అరెస్ట్ వారెంట్ పేరిట వృద్ధుడిని బెదిరించి రూ.33.40 లక్షలు



మీకు మానవ అక్రమరవాణా గ్యాంగుతో సంబంధాలున్నాయని, అరెస్ట్ వారెంట్ వచ్చిందని ఓ వృద్ధుడిని భయపెట్టిన సైబర్ నేరగాళ్లు అతని నుంచి రూ.33.40 లక్షలు వసూలు చేశారు. వివరాలిలా ఉన్నాయి. బోయినపల్లికి చెందిన వృద్ధుడి(73)కి జూలై 25న ఓ సైబర్ నేరగాడు ఫోన్ చేసి తనను తాను కర్నాటక క్రైం బ్రాంచ్ అధికారి గౌరవ్ సారథిగా పరిచయం చేసుకున్నాడు. మానవ అక్రమరవాణా కేసులో మీ ఆధార్ కార్డు ఆధారంగా బ్యాంకు ఖాతాల వినియోగం జరిగిందని, మీపై అరెస్ట్ వారెంట్ జారీ అయిందని భయపెట్టాడు. అందుకు సంబంధించి నకిలీ పత్రాలు చూపి, విచారణ పూర్తయ్యే వరకు ఎవరితో మాట్లాడవద్దని ఆదేశించాడు. తర్వాత వీడియోకాల్‌లో మాట్లాడిన సైబర్ నేరగాడు దయానాయక్‌గా పరిచయం చేసుకుని ఫండ్ వెరిఫికేషన్ అంటూ రూ.15 లక్షలు ఆర్‌బీఐ ఖాతాలకు బదిలీ చేయాలని సూచించాడు. తర్వాత పలు కారణాలు చూపుతూ పలుమార్లు డబ్బు బదిలీ చేయించుకున్నాడు. వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత డబ్బు మీ ఖాతాలో జమ చేస్తామని చెబుతూ ఆగస్టు 8 వరకు పలు దఫాలుగా రూ.33.40 లక్షలు వసూలు చేశాడు. డబ్బు ఎప్పుడు రీఫండ్ చేస్తారని ప్రశ్నించగా, అతను స్పందించడం మానేశారు. దాంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశాడు.



# పెళ్లి పీటలెక్కనున్న విశాల్.. సాయి ధన్సికతో నిశ్చితార్థం

కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.



# ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక కామెంట్స్

ఆర్ఎస్ఎస్‌లో రిటైర్‌మెంట్ అనే భావన లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. సంఘ్ ప్రయాణం 100 సంవత్సరాలు — నయే క్షితిజ్' అనే మూడు రోజుల ఉపన్యాస ముగింపు కార్యక్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక నిర్దిష్ట వయస్సులో పదవీ విరమణ చేస్తానని లేదా ఎవరైనా పదవీ విరమణ చేయాలని తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. ''ఆర్ఎస్ఎస్‌లో మనమందరం స్వచ్ఛంద సేవకులం. నాకు 80 ఏళ్లు నిండినప్పుడు, ఒక శాఖను నిర్వహించే పని నాకు అప్పగిస్తే.. నేను దానిని చేయాల్సి ఉంటుంది. ఆర్ఎస్ఎస్ మాకు అప్పగించిన పనిని మేము చేస్తాము. పదవీ విరమణ ప్రశ్న ఇక్కడ వర్తించదు. ఆర్ఎస్ఎస్ కేవలం ఒక వ్యక్తిపై ఆధారపడి ఉండదు. ఈ బాధ్యతను స్వీకరించగల మరో 10 మంది ఇక్కడ ఉన్నారు. జీవితంలో ఏ సమయంలోనైనా పదవీ విరమణ చేయడానికి, ఆర్ఎస్ఎస్ కోరుకునేంత కాలం పని చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం'' అని ఆయన అన్నారు.

**అఖండ భారత్: ప్రజల ఐక్యత**

భారతదేశం ఐక్యంగా ఉండటం ఒక ''జీవన వాస్తవం'' అని భగవత్ చెప్పారు. మన పూర్వీకులు, సంస్కృతి, మాతృభూమి మనల్ని ఏకం చేస్తాయని ఆయన ఉద్ఘాటించారు. అఖండ భారత్ కేవలం ఒక రాజకీయ భావన కాదని, అది ప్రజల ఐక్యతకు సంబంధించినదని ఆయన అన్నారు. సంఘ్‌కు ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. అందరి పూర్వీకులు, సంస్కృతి ఒకటేనని, పూజా పద్ధతులు వేరైనా గుర్తింపు మాత్రం ఒకటేనని స్పష్టం చేశారు. అఖండ భారత్‌కు ముస్లింలు కలిసి కదిలితే తమ ఇస్లాం తుడిచి పెట్టుకుపోతుందనే భయాన్ని వదులుకోవాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.



# సింగూరుకు 40, 069 క్యూసెక్కుల వరద

సింగూరు రిజర్వాయర్‌లోకి గత 24 గంటల్లో 40,069 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరిందని ప్రాజెక్ట్ అధికారి మహిపాల్ రెడ్డి గురువారం తెలిపారు. రిజర్వాయర్ నుంచి దిగువకు 30,357 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సింగూరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.955 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com EVENING EDITION 4PM

# అతని కోసం ఏమైనా చేస్తా...

అందాల భామ పూజా హెగ్డే కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తుంది.
ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలనే బాక్సాఫీస్ దగ్గర బోల్తాకొడుతు న్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో సినిమాలు చేస్తున్నా ఈ భామకు మాత్రం హిట్స్ అందుకోలేకపో తుంది. 2020లో వచ్చిన అల వైకుంఠపురములో సినిమా తర్వాత పూజా హెగ్డే సరైన హిట్ అందుకోలేకపోయింది. ఆ తర్వాత పూజా చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ గా మారాయి. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసినా కూడా ఫలితం లేకపోయింది.. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అవ్వడంతో పూజకు ఆఫర్స్ తగ్గాయి. చిన్న గ్యాప్ తీసుకున్న ఈ బ్యూటీ ఇప్పుడు వరుసగా సినిమాలు చేస్తుంది. కానీ హిట్స్ మాత్రం అందుకోలేక పోతుంది. అయితే తాజాగా పూజా చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఓ స్టార్ హీరోతో కలిసి నటించడానికి తాను ఎప్పుడూ సిద్ధం అని తెలిపింది. ఇంతకూ ఆ హీరో ఎవరో తెలుసా? పూజా హెగ్డే టాలీవుడ్ టాప్ హీరోలందరి సరసన నటించింది. మహేష్ బాబుతో మహర్షి, ప్రభాస్ తో రాధేశ్యామ్, రామ్ చరణ్ తో ఆచార్య, ఎన్టీఆర్ సరసన 'అరవింద సమేత', అల్లు అర్జున్ తో అలా వైకుంఠపురంలో సినిమాలు చేసి మెప్పించింది. అలాగే తమిళ్ లో స్టార్ హీరోలతో బడా హీరోలతో కలిసి నటించింది. అయితే తాను ప్రభాస్ తో నటించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను అని తెలిపింది.



# టోక్యోకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ

జపాన్ పర్యటకు బయలుదేరిన భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం రాజధాని టోక్యోకు చేరుకున్నారు. దాదాపు ఏడేళ్ల తరువాత ప్రధాని ప్రత్యేకంగా జపాన్‌లో పర్యటిస్తున్నారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇరు దేశాల మధ్య సహకారం పెంపొందించేందుకు ప్రధాని ఈ పర్యటన చేపట్టారు. 15వ భారత్-జపాన్ వార్షిక సమావేశంలో జపాన్ ప్రధాని షిగెరూ ఇషిబాతో కలిసి ప్రధాని మోదీ పాల్గొంటారు. అమెరికాతో వాణిజ్య పరమైన ఉద్రిక్తతల నడుమ ప్రధాని మోదీ చేపడుతున్న ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. టోక్యో చేరుకున్న ప్రధానికి భారత్, జపాన్ రాయబారులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఎన్నారైలు మువ్వన్నెల జెండాతో మోదీకి ఆహ్వానం పలికేందుకు ఎయిర్‌పోర్టుకు విచ్చేశారు. టోక్యోలో దిగాక మోదీ



ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రధాని ఇషిబాతో సమావేశమయ్యేందుకు ఉత్సుకతతో ఉన్నానని అన్నారు. ప్రధాని ఇషిబా ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జపాన్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.



# టారిఫ్ వార్ తాత్కాలికమే

భారతీయ ఉత్పత్తులపై అమెరికా అదనంగా విధించిన 25 శాతం సుంకం ఆగస్టు 27 నుంచి అమలులోకి వస్తున్నది. ఈ మేరకు అమెరి కా ఓ ముసాయిదా నోటీసు జారీ చేసింది. దీని ప్రభావం భారతదేశం అమెరికాకు చేసే 48 బిలియన్ అమెరికా డాలర్ల ఎగుమతులపై పడుతుం ది. అమెరికా మార్కెట్ లో ప్రవేశించే భారతీయ వస్తువులపై సుంకం మొత్తం మీద ఇప్పుడు 50 శాతంగా ఉంటుంది. రష్యా నుంచి చమురు, సై నిక పరికరాలు కొనుగోలు చేసినందుకు జరిమానాగా అమెరికా ఆగస్టు 7న భారతీయ ఉత్పత్తుల పై 25 శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం సుంకాలను విధిస్తున్న ట్లు ప్రకటించింది. పెంచిన సుంకాలు 2025 ఆగస్టు 27 మధ్యాహ్నం 12.01 గంటల నుంచి అమలులోకి వస్తాయని అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ పేర్కొంది. అధిక సుంకాన్ని చెల్లించాల్సిన ఉత్పత్తులలో వస్త్రాలు, దుస్తులు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యలు, తో లు ఉత్పత్తులు, పాదరక్షలు, జంతు ఉత్పత్తులు, రసాయనాలు, విద్యుత్, యంత్రాలు ఉన్నాయి.



# ఇవాళ విశాఖలో చంద్రబాబు, పవన్, లోకేశ్ పర్యటన

విశాఖలో శుక్రవారం ప్రత్యేకత సంతరించుకోనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ముగ్గురూ ఒకేసారి నగరంలో ఉండనున్నారు. వీరి పర్యటనలు వేర్వేరు అయినా, ఒకే సమయంలో విశాఖలో ఉండడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ కల్యాణ్ 3 రోజుల పాటు 'సేనతో సేనాని' సమీక్షా సమావేశాల్లో, లోకేష్ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సీఎం చంద్రబాబు పలు సమావేశాలకు హాజరవుతారు.



# కోహిర్ లో గణనాథుడికి 82 ఏళ్ల చరిత్ర

గత రెండు రోజుల నవరాత్రుల సందర్భంగా కోహిర్ గ్రామంలోని 4వ వార్డులో 82 సంవత్సరాల చరిత్ర కలిగిన సార్వజనిక వినాయకుడి విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. గత ఐదేళ్లుగా స్వచ్ఛమైన మట్టితో తయారుచేసిన విగ్రహం పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండటం గ్రామ ప్రజలకు ఆనందాన్నిచ్చింది. పిల్లల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో 9 రోజుల నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి.



# 2038 నాటికి ఇండియా నెం.2

ప్రపంచంలోని ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంతం వేగంగా వృద్ధిని సాధిస్తోందని, 2038 నాటికి రెండో స్థానానికి చేరుకుంటుందని ఇవై నివేదిక పేర్కొంది. గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ ఇవై తాజాగా విడుదల చేసిన నివేదికలో, 2030 నాటికి భారతదేశం కొనుగోలు శక్తి సమానత్వం (పిపిపి) 20.7 ట్రిలియన్ డాలర్లకు (రూ.18,13,72,468 కోట్లు) చేరనుంది. ఇది 2038 నాటికి 34.2 ట్రిలియన్ డాల ర్లు దాటి, అమెరికాను అధిగమించి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. భారత ప్రభుత్వం అనుకూ ల విధానాలతో అమెరికా సుంకాల ప్రభావం జిడిపిలో 0.1 శాతానికి పరిమితం చేయవచ్చని నివేదిక తెలిపింది. అమెరికా సుంకాల అనిశ్చితి, అంతర్జాతీయ ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలను విశ్లేషించి ఇవై తన నివేదికను రూపొందించింది. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, 202425లో భారత్ జిడిపి (పిపిపి) 14.2 ట్రిలియన్ డాలర్లు, ఇది మార్కెట్ ఎక్స్ఛేంజ్ రేట్ల ప్రకారం కంటే 3.6 రెట్లు ఎక్కువగా ఉంది





# సెప్టెంబర్ 4న దుబాయ్‌కు టీమిండియా

ఆసియా కప్ 2025కు కౌంట్‌డౌన్ మొదలైంది. టైటిల్ ఫేవరెట్ టీమిండియా ఈసారి శక్తివంతమైన స్క్వాడ్‌తో రంగంలోకి దిగనుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని జట్టు సెప్టెంబర్ 4న దుబాయ్‌కు చేరుకోనుంది. అయితే ఆటగాళ్లు బ్యాచ్‌లుగా వెళ్లనున్నారు. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీకి ముందుగానే వెళ్లి స్థానిక పరిస్థితులకు అలవాటు పడేందుకు టీమిండియా నాలుగైదు రోజులు ప్రాక్టీస్ చేయనుంది.

# దేశంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ఫస్ట్ ప్లేస్‌లో విశాఖ

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ నగరానికి అరుదైన ఘనత లభించింది. NARI 2025 సర్వేలో దేశవ్యాప్తంగా 31 నగరాల్లో 12,770 మంది మహిళల అభిప్రాయాల ఆధారంగా విశాఖ, ముంబై, భువనేశ్వర్ మహిళల భద్రతలో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాయి. షీ టీమ్స్, డ్రోన్ సర్వేలెన్స్, శక్తి యాప్, బీచ్ పెట్రోలింగ్, విద్యాసంస్థల వద్ద నిఘా, రైల్వే—బస్టాండ్‌లలో భద్రతా వలయాన్ని బలోపేతం చేయడం విశాఖ విజయానికి కారణంగా నిలిచాయి.





# సామూహిక అత్యాచారం.. సూసైడ్ నోట్ రాసి బాలిక ఆత్మహత్య

రాజన్న సిరిసిల్లా జిల్లాలో బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రంగంపేట గ్రామానికి చెందిన బాలికపై ముగ్గురు యువకులు పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో లేఖ రాసి బాలిక ఆత్మహత్య చేసుకుంది. అనారోగ్యంతో ఆత్మహత్యకు పాల్పడిందనుకున్న తల్లిదండ్రులకు తాజాగా ఈ నోట్ దొరకడంతో విషయం వెలుగులోకి వచ్చింది. 'నా చావుకు కారణం ఆ ముగ్గురే. వాళ్లను అస్సలు విడిచిపెట్టొద్దు' అని లేఖలో పేర్కొంది.




# సుప్రీంకోర్టుకు విజయ్ టీవీకే పార్టీ

తమిళ నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకే పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పరువు హత్యలపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని సుప్రీంలో టీవీకే పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్రంలో ఓ దళిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దళిత సాఫ్ట్‌వేర్‌కు న్యాయం జరగాలని కోరుతూ.. పరువు హత్యలపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని టీవీకే ధర్మాసనాన్ని ఆశ్రయించింది. రాష్ట్రంలో జులై 27న తిరునెల్వేలిలో ఐటీ ఉద్యోగి కవిన్ సెల్వగణేషన్ హత్య సంచలనం రేపిన సంగతి తెలిసిందే. కవిన్ వేరొక సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడు. ఇది నచ్చని ఆమె సోదరుడు సుర్జిత్, కవిన్‌ను హత్య చేశాడు. ఈ హత్యకు సంబంధించి సుర్జిత్‌తో పాటు అతడి తండ్రి శరవణన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే.. రాష్ట్రంలోని పలు పార్టీలు ఈ పరువు హత్యలకు సంబంధించి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరాయి. ఎంతకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో టీవీకే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది.